ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.15.11.2024 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆదివాసీ ప్రజలకి విద్య , వైద్య చికిత్స, ఉపాధి అందించడం అత్యధిక ప్రాధాన్యత అని ప్రధానమంత్రి నరేంద్ర మోది చెప్పారు.
2. అనుమతించిన 17 శాతం తేమ కంటే ఎక్కువ తేమ ఉన్న ధాన్యం కూడా పౌర సరఫరాల సంస్థ కొనుగోలు చేస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు.
3. సమగ్ర కుటంబ సర్వే కి సంబంధించి రాష్ట్రంలో ఎక్కడా ఎటువంటి సమస్యలు ఎదురు కాలేదని బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
4. సిక్కు మత వ్యవస్థాపకుడు గురునానక్ జయంతిని ఈరోజు భక్తీ శ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

**PM-JANJATIYA:** ఆదివాసీ ప్రజలకి విద్య , వైద్య చికిత్స , ఉపాధి అందించడం అత్యధిక ప్రాధాన్యతగా NDA ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోది చెప్పారు. ప్రభుత్వం గిరిజన వర్గాలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రధాన జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిందని సికిల్ సెల్ వ్యాధి పూర్తిగా నిర్మూలించే ఉద్దేశంతో చర్యలు చేపట్టడమే కాక 700 ఏకలవ్య పాఠశాలలు గిరిజన పరిశోధనా కేంద్రాలు విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసిందని నరేంద్ర మోడీ చెప్పారు. ఈరోజు జన జాతీయ గౌరవ దినోత్సవం సందర్భంగా బీహార్ లోని జమ్ముయి లో ఈ కార్యక్రమం జరిగింది . ఆదివాసీల ఆరాధ్య దైవమైన ధరతీ ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఉత్సవాలు ఈరోజు నుంచి ఏడాది పాటు జరుగుతాయి. ఆదివాసీల సంస్కృతిని వారసత్వాన్ని

పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ ఇప్పటికే ఆదివాసి వైద్య సంప్రదాయాలను పరిరక్షించి ప్రపంచ ఆరోగ్య సంస్థతో సమన్వయంతో వాటిని మరింత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు తమ కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు.

**NSD**

**BIRSA:** తెలంగాణలో ఈరోజు అనేక చోట్ల భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నల్గొండలోని భారత ఆహార సంస్థ ఆవరణలో ఒక కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎఫ్ సి ఐ నల్గొండ ఉన్నతాధికారి రఘుపతి గిరిజనులు దేశ ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తారని అంటూ బిర్సా ముండా , కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజు వంటి గిరిజన నాయకులు స్ఫూర్తిదాయకంగా చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ లో చేసిన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది . వివిధ గిరిజన పాఠశాలలు సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు నృత్యాలతో తమ సంస్కృతి సంప్రదాయాలను ప్రదర్శించిన తీరు ప్రజలను అలరించింది.

PTC, NLG, NK

ADD BHIRSA: బిర్సా ముండా జయంతిని ఈరోజు కరీంనగర్లో మై భారత్ కరీంనగర్ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో జరుపుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ నాగార్జున ముఖ్యఅతిథిగా హాజరుకాగా , బిర్సా ముండా స్వాతంత్ర సంగ్రామంలో కృషి గురించి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చే శారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీహార్ నుంచి ఇచ్చిన సందేశాన్ని గిరిజన సభ్యులు అధికారులు వీక్షించారు.

PTC, KMN, NRML

**TUMMALA:** అనుమతించిన 17 శాతం తేమ కంటే ఎక్కువ తేమ ఉన్న ధాన్యం కూడా పౌర సరఫరాల సంస్థ కొనుగోలు చేస్తోందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చే ఉద్దేశంతో సాగును పెంచామని వ్యవసాయ మంత్రి చెప్పారు. రాష్ట్రంలో గ్రేడ్ A వరిని 40 లక్షల ఎకరాల్లో సాగు చేశారని, 500 రూపాయల బోనస్ ఇస్తామన్న ప్రకటనతో ఇది సాధ్యపడిందని మంత్రి చెప్పారు. జనవరి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయన్నున్నట్లు ఆయన చెప్పారు. గురుకులాలు , సంక్షేమ హాస్టళ్లకు కూడ సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు.

DESK

**PONNAM:** రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేలో 35% వరకు ఇప్పటికే పూర్తయిందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు . గజ్వేల్ నియోజకవర్గంలో దుద్దెడ గ్రామంలో నిర్వహించిన సర్వేలో మంత్రి పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ కూడా సర్వేకి సంబంధించి ఎటువంటి సమస్యలు తలెత్తలేదని ప్రజలు స్వచ్ఛందంగా అవసరమైన సమాచారాన్ని అందిస్తున్నారని చెప్పారు . ఎన్యుమరేటర్ లను ఇబ్బంది పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కూడా ఆయన హెచ్చరించారు.

PTC, SDP

**PRADHAN-HYD:** దేశ వ్యాప్తంగా ఎలాంటి పొరపాట్లు లేని విధంగా, పారదర్శకంగా పరీక్షల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ , ఇందులో రాష్ట్రాల భాగస్వామ్యం కూడా అవసరమని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. హైదరాబాద్ లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఏర్పాటు చేసిన 2వ ఇన్ సైట్స్ ఫోరంను కేంద్ర మంత్రి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. పరీక్షల్లోఅవకతవకల నివారణకు సంబంధించి ప్రొఫెసర్ రాధా కృష్ణన్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు పలు కోణాల్లో సంస్కరణలను ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ధర్మేంద్ర ప్రదాన్ తెలిపారు.

అంతకుముందు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అధ్యాపకులు , నిపుణులు, విద్యార్థులనుద్దేశించి, దేశ ప్రగతిలో పరిశోధన పాత్ర గురించి కేంద్ర మంత్రి ప్రసంగించారు.

MSL

**MINORITY:** 2024 25 ఆర్థిక సంవత్సరంలో మూడవ త్రైమాసికంలో అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ విభాగానికి తెలంగాణ ప్రభుత్వం 290 కోట్ల 61 లక్షల రూపాయల బడ్జెట్ ఆమోదించింది ఈ బడ్జెట్లో ప్రధాన భాగం మైనారిటీ ఆర్థిక సంస్థ చేపట్టే పథకాలకు వినియోగిస్తారు.

DESK

**SIKH:** సిక్కు మత గురువు గురునానక్ 555వ జయంతిని ఈరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా గురు ద్వారాలలో ప్రత్యేక ప్రార్థనలు ఇతర కార్యక్రమాలు ఏర్పాటయ్యాయి. హైదరాబాద్ లోని అమీర్ పేట గురుద్వారాలో ఈ ఉదయం నుంచి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సిక్కువాడ గురు గోవింద సాహేబ్ గురుద్వారాలో ఉదయం నుండి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురునానక్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవాళికి సత్యం , అహింసలతో కూడిన ప్రేమ మార్గాన్ని చూపిన గురునానక్ బాటలో నడవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఈ రోజు శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ శివ , విష్ణు ఆలయాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు , అభిషేకాలు నిర్వహిస్తున్నారు. కృష్ణ, గోదావరి నదుల్లో ఉదయం పెద్ద సంఖ్యలో పౌర్ణమి స్నానాలు చేశారు. వరంగల్ లోని భద్రకాళి , ఖిల్లా వరంగల్ స్వయంభు రామలింగేశ్వర స్వామి ఆలయం , భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం , వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చారు.

DESK

**JATHARA:** తెలంగాణలో దక్షిణ కాశీగా పేరుపొందిన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బుగ్గ రామేశ్వర ఆలయంలో బుగ్గ జాతర ఈరోజు ప్రారంభమైంది . ప్రతి ఏడాది 15 రోజుల పాటు జరిగే ఈ ఉత్సవం కార్తీక పౌర్ణమి నేడు ప్రారంభమై అమావాస్య వరకు కొనసాగుతుంది. క్షేత్రంలో నది నీరు తూర్పు నుంచి పశ్చిమానికి ప్రవహించడం అనేది ప్రత్యేకమైన అంశం శ్రీ రామచంద్రుడు ఇక్కడ శివుడిని ఆరాధించినట్లు విశ్వసిస్తారు . ఈ ఆలయంలో పరమ శివుడికి లింగం రూపంలోనే కాక విగ్రహ రూపంలో కూడా పూజలు చేస్తారు.

DESK

**SEMI CONDUCTOR:** మ్యాగ్నెటిక్ సెన్సార్లు సెమీ కండక్టర్లు వాహనాలకు విద్యుత్ వాహనాలకు చిప్స్ తయారు చేసే అంతర్జాతీయ సంస్థ ఎలగ్రో మైక్రో సిస్టమ్స్ రాష్ట్రంలో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు ఈరోజు హైదరాబాద్లో విలేకరులకు ఈ విషయం తెలియజేస్తూ ఎలెగ్రో ప్రతినిధులతో ఒక అవగాహన పత్రంపై సంతకాలు చేసినట్లు చెప్పారు . ఈ ఆర్ అండ్ డి సెంటర్ ఏర్పాటు వల్ల 500 మంది ప్రతిభావంతులైన వ్యక్తులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని చెప్పారు.

MSL

**KTR:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి లగచర్లలో ప్రతిపాదిత ప్రైవేట్ ఫార్మా కంపెనీ కోసం రైతులు గిరిజనుల నుంచి బలవంతాన భూములు గుంజుకుని భయాందోళనలు సృష్టిస్తున్నారని బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆరోపించారు తిరుపతిరెడ్డి తో కుమ్మక్కై పోలీసులు అమాయక ప్రజలైన గ్రామ ప్రజలను అరెస్టు చేసి జిల్లా అధికారులపై జరిగిన దాడికి బి.ఆర్.ఎస్ను తప్పుపడుతున్నారని ఆయన అన్నారు ఈరోజు సంగారెడ్డి జైల్లో లగచర్ల లో అరెస్టయిన 16 మంది గ్రామస్తులను కలుసుకున్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ అరెస్టులకు రాజకీయ కారణాలు ఉన్నాయని టంతో విభేదించిన వారి గొంతు నొక్కేందుకు ఈ చర్య చేపట్టారని ఆరోపించారు బి.ఆర్.ఎస్ కు మద్దతు ఇచ్చారన్న ఏకైక కారణంతో ప్రజలను అరెస్టు చేస్తున్నారని ఆయన అన్నారు.

PTC, SR

**FOOT BALL:** భారత మలేషియా దేశాల మధ్య ఫిఫా ఫ్రెండ్లీ ఫుట్బాల్ మ్యాచ్ ఈనెల 18వ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతుంది. ఫిఫా ఫ్రెండ్లీ కప్ మ్యాచ్ హైదరాబాద్ లో జరగడం ఇదే మొదటిసారి రాష్ట్ర క్రీడా ప్రతికార సంస్థ చైర్మన్ శివసేనరెడ్డి ఈ విషయం తెలియజేస్తూ హైదరాబాద్ కు ఫుట్బాల్ లో గతంలో ఉన్న వైభవాన్ని పునరుద్ధరించే లక్ష్యంతో అంతర్జాతీయ మ్యాచ్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

**MSL**

**PDS:** కస్టం మిల్లింగ్ కార్యక్రమంలో భాగంగా భారత ఆహార సంస్థకు మిల్లర్లు సన్నబియ్యం సరఫరా చేయకుండా తెలంగాణ ప్రభుత్వం నిలుపు చేసింది. సన్నబియ్యాన్ని కేవలం ప్రజా పంపిణీ వ్యవస్థకు మాత్రమే కేటాయిస్తారని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహాన్ ప్రకటించారు FORTIFIED రైస్ స్కీమ్ కింద సన్న బియ్యంలో అవసరమైన విటమిన్లు ఖనిజాలు చేరుస్తున్నట్లు దానివల్ల పోషక విలువల లోటు తీర్చగలుగుతామని ఆయన చెప్పారు.

DESK

**కిషన్ రెడ్డి:**

అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్ మంథన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శిల్ప కళా వేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ జరుగుతుందని ఆయన ఈరోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో చెప్పారు. కవులు, కళాకారులు, విదేశీ అతిథులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. ఈనెల 21న స్టాల్స్ ను సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రారంభిస్తారని, 22వ తేదీన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లోక్ మంథన్ ను ప్రారంభిస్తారని కిషన్ రెడ్డి చెప్పారు.